# వరంగల్ వాయిస్
Evening Daily
www.warangalvoice.net
వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 97 | బుధవారం | 11 అక్టోబర్ 2023 | పేజీలు : 08 | వెల రూ. 5




## మేడారంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి

గిరిజన విశ్వవిద్యాలయానికి స్థల పరిశీలన

సమ్మక్క సారక్కలకు ప్రత్యేక పూజలు

2లో



## ఘనంగా సీఎంఆర్ షాపింగ్ మాల్ ప్రారంభం

సందడి చేసిన సినీనటి రాశి ఖన్నా

హాజరైన జిల్లా ప్రజాప్రతినిధులు

8లో..



వివరాలు 2లో..

# జర్నలిస్టుల ఇండ్ల పంచాయితీ

**వర్ధన్నపేటలో ఇండ్ల కేటాయింపులో వివక్ష**


**వంతపాడే వారికే ఎమ్మెల్యే అరూరి అభయం**

**సీనియర్లకు మొండిచేయి**

**అదనపు కలెక్టర్‌కు ఫిర్యాదు..**

జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపులో వివక్ష జరిగింది. ఏకంగా ఎమ్మెల్యేకు అనుకూలంగా ఉండే వారికే ఇండ్లు కేటాయించి అర్హులైన జర్నలిస్టులకు మొండి చూపారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో సీనియర్ జర్నలిస్టులను సైతం ఎమ్మెల్యే అరూరి రమేష్ విస్మరించారని ఆరోపణలు వినిపిస్తున్నారు. వర్ధన్నపేట జర్నలిస్టులు ఈ విషయంపై అదనపు కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించి తమకు న్యాయం చేయాలని కోరడంతో ఈ విషయం చర్చనీయాంశంగా మారింది.

- వరంగల్ వాయిస్, వరంగల్



8లో

## మీడియా సెంటర్‌ను ప్రారంభించిన కలెక్టర్ సిక్తా పట్నాయక్

# జర్నలిస్టుల ఇండ్ల పంచాయితీ

**వర్ధన్నపేటలో ఇండ్ల కేటాయింపులో వివక్ష**

**వంతపాడే వారికే ఎమ్మెల్యే అరూరి అభయం**

**సీనియర్లకు మొండిచేయి**

**అదనపు కలెక్టర్‌కు ఫిర్యాదు..**



**వరంగల్ వాయిస్, వరంగల్ :** వర్ధన్నపేట మండలంలోని కట్రియాల గ్రామంలోని ప్రభుత్వ భూమిలో వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలో జర్నలిస్టుగా పని చేస్తున్న కొంతమందికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపునకు నిర్ణయం తీసుకున్నారు. వీటికి సంబంధించిన పని ఎలక్షన్ కోడ్ కు ముందే జరిగింది. అయితే ఈ కేటాయింపులో అర్హులను విస్మరించి కేవలం ఎమ్మెల్యేకు అనుకూలంగా ఉన్న జర్నలిస్టులకే ఇండ్లు కేటాయించడం వివాదాస్పదంగా మారింది. ఈ ఇండ్ల కేటాయింపు విధానాన్ని స్థానిక జర్నలిస్టులు ఖండిస్తున్నారు. అర్హులను కాదని, కేవలం ఎమ్మెల్యేకు వంత పాడే వారికే ఇండ్లు కేటాయించడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. జర్నలిస్టులందరికీ డబుల్ బెడ్రూమ్ ఇండ్లు కేటాయించి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## సీనియర్లకు మొండిచేయి ..

జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపులో స్థానిక ఎమ్మెల్యే అరూరి రమేష్ వివక్ష చూపుతున్నారని సీనియర్ జర్నలిస్టులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో ఏళ్లుగా పని చేస్తున్న సీనియర్ జర్నలిస్టులను సైతం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు విషయంలో పరిగణలోకి తీసుకోకపోవడంలో అంతర్యం ఏంటని ప్రశ్నిస్తున్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు విషయం తెలుసుకున్న వివిధ పత్రికలు, ఛానల్ లో పని చేస్తున్న సీనియర్ జర్నలిస్టులు బుధవారం రహస్య సమావేశం నిర్వహించారు. ఈ ఘటన మండలంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

## అడుగులకు మడుగులొత్తే వారే అర్హులా..?

వర్ధన్నపేటలో ఎమ్మెల్యే అడుగులకు మడుగులొత్తే జర్నలిస్టులు మాత్రమే డబుల్ బెడ్రూమ్ ఇండ్ల కేటాయింపుకు అర్హులుగా గర్తించారు. దీంతో అక్కడి జర్నలిస్టులు డబుల్ బెడ్రూమ్ ఇండ్ల కేటాయింపుపై తీవ్రంగా మండిపడుతున్నారు. అనుకూలంగా ఉండే వారికే ఎమ్మెల్యే అరూరి రమేష్ అభయం కల్పిస్తూ.. మిగతా జర్నలిస్టులను విస్మరిస్తూ వివక్ష చూపుతున్నారని విమర్శిస్తున్నారు. ఎన్నో ఏళ్ల నుంచి జర్నలిస్టులుగా కొనసాగుతున్న వారిని విస్మరించడం సరైందని కాదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## అదనపు కలెక్టర్‌కు ఫిర్యాదు..

సీనియారిటి ప్రకారం ప్రతి జర్నలిస్టుకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించాలని మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో జర్నలిస్టులు బుధవారం జిల్లా అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ ఎమ్మెల్యే అరూరి రమేష్ జర్నలిస్టులపై వివక్ష చూపడం సరైంది కాదని అన్నారు. ప్రతి వర్కింగ్ జర్నలిస్టుకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించాల్సిందేనని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు శ్రీరాం రమేష్, ఆత్మకూరు రాధాకృష్ణ, మహ్మద్ అజీజ్, అలువాల భిక్షపతి, అయిత ప్రవీణ్ కుమార్, దొమ్మటి భాను, నాంపల్లి మల్లేశం, బుర్ర వెంకటరమణ, పవన్, కంజర్ల భాస్కర్, నరేష్, మురళి పాల్గొన్నారు.

# మేడారంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి

**గిరిజన విశ్వవిద్యాలయానికి స్థల పరిశీలన**

**సమ్మక్క సారక్కలకు ప్రత్యేక పూజలు**



**వరంగల్ వాయిస్, ములుగు :** ప్రధాని నరేంద్ర మోదీ ములుగు జిల్లాకు శ్రీ సమ్మక్క సారక్క గిరిజన విశ్వవిద్యాలయాన్ని మంజూరు చేసిన సందర్భంగా భారతీయ జనతా పార్టీ తరుపున బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు గన్నారపు కిషన్ రెడ్డి బుధవారం మేడారం శ్రీ సమ్మక్క సారక్కలను దర్శించుకున్నారు. ముందుగా గట్టమ్మ దేవాలయం వద్ద ఆగి గట్టమ్మ తల్లిని దర్శించుకొని పూజలు చేశారు. అలాగే కేంద్ర ప్రభుత్వ నిధులతో నిర్మించే గిరిజన విశ్వవిద్యాలయ స్థలాన్ని పరిశీలించారు. అనంతరం మేడారం వెళ్లి అక్కడ సమ్మక్క, సారలమ్మలను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మేడారం పర్యటన నేపథ్యంలో బీజేపీ శ్రేణులు కిషన్ రెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జాతీయ కార్యవర్గ సభ్యులు, తెలంగాణ ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్, మాజీ ఎంపీ గరికపాటి మోహన్ రావు,బీజేపీ రాష్ట్ర నాయకులు వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు, ఇతర బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



# సింగరేణి ఎన్నికలు వాయిదా

**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** సింగరేణి సంస్థలో ఎన్నికలు నిర్వహించేందుకు సింగరేణి గుర్తింపు సంఘం విడుదల చేసిన షెడ్యూల్ ను హైకోర్టు వాయిదా వేసింది. ఈ నెల 28న జరగాల్సిన ఎన్నికలు వాయిదా వేసి, డిసెంబర్? 27న నిర్వహించాలని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. ఈ ఎన్నికలకు సహకరించాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించింది. ఎన్నికలకు సహకరిస్తున్నట్లు ప్రభుత్వం నుంచి హామీ పత్రాన్ని అందజేయాలని తెలిపింది. సింగరేణి ఎన్నికలను వాయిదా వేయాలన్న సింగరేణి అభ్యర్థనకు హైకోర్టు సానుకూలంగా స్పందించి వాయిదా వేసింది. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ఈ ఎన్నికలు వాయిదా వేసేందుకు అంగీకారం తెలిపింది. దీంతో పాటు కార్మిక శాఖకు తుది ఎన్నికల జాబితా సింగరేణి సంస్థ సమర్పించాలని హైకోర్టు పేర్కొంది. నవంబర్ 30లోగా ఈ జాబితాను సమర్పించాలని సూచించింది.

# దేశంలో ఎక్కడా లేని అభివృద్ధి పథకాలు

**గ్రామీణ రోడ్ల అభివృద్ధికి పెద్దపీట**

**మిషన్ భగీరథతో తీరిన మంచినీటి గోస**

**రోడ్లు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి**

**వరంగల్ వాయిస్, నిజామాబాద్ :** గ్రామీణ రోడ్ల అభివృద్ధికి తెలంగాణ సర్కార్ పెద్ద పీట వేస్తున్నదని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖమంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. రవాణా సౌకర్యాన్ని మెరుగుపర్చడమే లక్ష్యంగా ప్రభుత్వం అత్యధిక నిధులతో రహదారులను నిర్మిస్తున్నదన్నారు. సీఎం కేసీఆర్ పాలనలో అన్ని వర్గాలకు మేలు జరుగుతుందన్నారు. దేశంలో ఎక్కడా లేనన్ని సంక్షేమ పథకాలు తెలంగాణలో అమలవు తున్నాయన్నారు. ప్రతి ఇంటికి రెండు నుంచి మూడు ప్రభుత్వ పథకాలు అందుతున్నాయన్నారు. సీఎం కేసీఆర్ అసాధ్యాన్ని సైతం సుసాధ్యం చేస్తున్నారన్నారు. అందుకు నిలువెత్తు నిదర్శనం మిషన్ భగీరథ పథకమేనన్నారు. ఈ పథకం ద్వారా ఇంటింటికీ స్వచ్ఛమైన నీరు అందిస్తూ తాగునీటి ఎద్దడికి శాశ్వత పరిష్కారం చూపారన్నారు. మరోసారి బీఆర్ఎస్ అధికారంలోకి వస్తేనే మరింత మేలు జరుగుతుందని ప్రజలు విశ్వసిస్తున్నారని, బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఒకవైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమ పథకాలను సమానంగా తీసుకెళ్తున్నదని పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో వేసవి కాలం వస్తే గొంతు తడుపుకోవడానికి సైతం తీవ్ర ఇబ్బందులు పడేవారని చెప్పారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత దాహార్తిని తీర్చుకోవడానికి మహిళలు ఇబ్బందులు పడొద్దనే ఆలోచనతో సీఎం కేసీఆర్ భగీరథ ప్రయత్నం చేసి మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికీ మంచినీళ్లు సరఫరా చేయిస్తున్నారని పేర్కొన్నారు. అలాగే ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. ప్రజలకు ఎలాంటి సంక్షేమ పథకాలు అవసరమో సీఎం కేసీఆర్ తెలుసుకుని వారి అవసరానికి అనుగుణంగా ప్రవేశ పెడుతున్నారని తెలిపారు. సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ దేశంలోనే ఆదర్శమని పేర్కొన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తేనే మేలు జరుగుతుందని ప్రజలు బలంగా విశ్వసిస్తున్నారని పేర్కొన్నారు.

# సీఎం బహిరంగ సభకు సిద్ధమవుతున్న సిద్దిపేట

**ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి హరీశ్‌రావు**

**వరంగల్ వాయిస్, సిద్దిపేట :** రాష్ట్రంలో ఎన్నికల నగారా మోగింది. ఇప్పటికే 115 మంది అభ్యర్థులను ఒకేసారి ప్రకటించిన బీఆర్ఎస్ విపక్షాలకు అందనంత దూరంలో నిలచింది. ఇక అసలు సిసలైన పోరాటాన్ని మొదలు పెడుతున్నది. ప్రత్యర్థులను చిత్తుచేసేలా రణగర్జన వినిపించబోతున్నది. అభివృద్ధే అస్త్రాలుగా సీఎం కేసీఆర్ ఎన్నికల సమరాంగణంలోకి అడుగుపెట్టనున్నారు. ఇప్పటికే ప్రచార వ్యూహాన్ని ఖరారుచేశారు. ఈ నెల 15న ఎన్నికల ప్రచార శంఖారావాన్ని పూరించనున్నారు. తొలి విడతలో భాగంగా 17రోజుల్లో 42నియోజకవర్గాలను చుట్టిరానున్నారు. ఇందులో భాగంగా ఈ నెల 17న సిద్దిపేటలో ప్రచారం చేయనున్నారు. ప్రగతి%--%ప్రజా ఆశీర్వాద సభలో ప్రసంగిస్తారు. నేపథ్యంలో సభా స్థలిని మంత్రి హరీశ్‌రావు పరిశీలించారు. అధికారులు సలహాలు, సూచనలు అందించారు. స్వరాష్ట్రంలో జరిగిన రెండు ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రచార పర్వాన్ని హుస్నాబాద్ నియోజకవర్గం నుంచి ప్రారంభించినట్టే ఈ సారీ అక్కడి నుంచే ప్రారంభించనున్నారు. తొలి విడతగా 17 రోజుల్లో 42 నియోజకవర్గాలను చుట్టే బాధ్యతను కేసీఆర్ నెత్తికెత్తుకున్నారు. 17 రోజుల షెడ్యూల్‌లో నవంబర్ 9న రెండు నియోజకవర్గాల్లో నామినేషన్లు దాఖలుచేసి సభల్లో పాల్గొంటారు. 15న హుస్నాబాద్ సభతో ప్రచారం జోరు మొదలు కానున్నది. 15 నుంచి 18వ తేదీ వరకు 5 నియోజకవర్గాల్లో సభలు నిర్వహిస్తారు. దసరా పండుగ తర్వాత 26 నుంచి తిరిగి ప్రచారం ప్రారంభిస్తారు.

## మున్సిపల్ వైస్‌చైర్మన్‌కు నిరసన సెగ



**వరంగల్ వాయిస్, భూపాలపల్లి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు ఉద్దేశించిన డబుల్ బెడ్ రూమ్ అర్హులకు అందలేదని, తమకు ఇవ్వకుండా ఇతరులకు ఇచ్చారని మున్సిపల్ వైస్ చైర్మన్ హరిబాబును డబుల్ బెడ్ రూమ్ బాధితులు నిలదీశారు. మంగళవారం జయశంకర్ భూపాలపల్లి మున్సిపల్ కార్యాలయం ఎదుట డబుల్ బెడ్ రూములు రాని బాధితులు నిరసన చేపట్టారు. తమకు ఇవ్వకుండా ఇతరులకు అందించారని వారు ఆందోళన చేపట్టారు. అర్హులైన వారికి ఇవ్వడంలో బీఆర్ఎస్ పార్టీ విఫలమైందని బాధితులు మున్సిపల్ వైస్ చైర్మన్ హరిబాబును నిలదీశారు. దాంతో ఆయన అక్కడి నుంచి వెళ్లిపోయారు. అనంతరం డబుల్ బెడ్ రూమ్ బాధితులు మున్సిపల్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు.

## పేదలకు దుప్పట్లు పంపిణీ



**వరంగల్ వాయిస్, పరకాల :** జాతిపిత మహాత్మా గాంధీ జన్మించిన అక్టోబర్ 2 నుంచి ధాన్ ఉత్సవ్ (జాయ్ ఆఫ్ గివింగ్ వీక్ ) నిర్వహిస్తారు. దీనిలో లో భాగంగా పేదవాళ్లకు తోచినంత దానం చేయడమే ఈ ఉత్సవ సందేశం. దాతృత్వం గొప్పదనాన్ని తెలియజేసే సంకల్పంతో చేసే కార్యక్రమం ఇది అని ఒకటో వార్డు కౌన్సిలర్ మడికొండ సంపత్ తెలిపారు. ఒకటో వార్డులోని సుమారు 20 పేదకుటుంబాలకు, వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు యువకులు, ప్రజలు, మరుపట్ల మహేష్, బి అంజి, బి విల్సన్ తదితరులు పాల్గొన్నారు .

## నగదు పట్టుకున్న పోలీసులు



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** పట్టణంలో ఎలక్షన్ కోడ్ సందర్భంగా విస్తృతంగా పోలీసులు తనిఖీలు చేశారు. స్థానిక పాలకేంద్రం వద్ద బుధవారం తనిఖీలు జరుపుతున్న పోలీసులకు బస్సులో వెళ్లున్న వ్యక్తి నుంచి రూ.3లక్షలు, కారును తనిఖీ చేయగా రూ.5లక్షలు పట్టుబడ్డాయి. ఎలాంటి పత్రాలు, ఆధారాలు లేకపోవడంతో మొత్తం ఎనిమిది లక్షల నగదును సీజ్ చేసినట్లు ఎస్ఐ జగదీష్ తెలిపారు.

## బీఆర్ఎస్ పార్టీకి ఉప సర్పంచ్ రాజీనామా



**వరంగల్ వాయిస్, కాటారం :** మండల కేంద్రమైన కాటారం గ్రామపంచాయతీ ఉపసర్పంచ్, మండల ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షుడు, సీనియర్ బీఆర్ఎస్ పార్టీ నాయకుడు నాయిని శ్రీనివాస్ బీఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి బుధవారం రాజీనామా చేసినట్లు ప్రకటించారు. తన గ్రామంలో అధికార పార్టీ ప్రభుత్వంలో ఉండి కూడా తనకు తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదని నాయిని శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. తన గ్రామపంచాయతీ పరిధిలోని అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్ రూములు, దళిత బంధు, గృహలక్ష్మి తదితర పథకాలను అందించడానికి తాను ప్రయత్నం చేస్తుండగా, కొంతమంది అనర్హులను లబ్ధిదారులుగా గుర్తిస్తున్నారని అన్నారు. అవినీతి, అన్యాయాలను సహించలేక తాను బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు శ్రీనివాస్ వివరించారు. రానున్న రోజుల్లో త్వరలో తన భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను వెల్లడిస్తానని నాయిని శ్రీనివాస్ పేర్కొన్నారు.

# స్టేషన్‌లో గులాబీ జెండా ఎగురవేస్తాం



### బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి

**వరంగల్ వాయిస్, రఘునాథపల్లి :** కార్యకర్తలు. నాయకులు సమిష్టిగా పనిచేసి నవంబర్ 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో స్టేషన్ ఘన్ పూర్ స్థానంలో గులాబీ జెండా ఎగురవేయాలని, ప్రజలే నా ఆస్తి అని, కార్యకర్తలే బలగమని బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. బుధవారం రఘునాథపల్లి మండలంలోని బానాజీ పేట, ఎల్లారెడ్డిగూడెం, శ్రీమన్నారాయణ పురం, గ్రామాలలో ఆత్మీయ సమ్మేళనం పాల్గొని మాట్లాడారు. మాట్లాడుతూ ఆయన కార్యకర్తలు కష్టపడి పనిచేయడం వల్ల రెండుసార్లు తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి మూడోసారి కూడా కేసీఆర్ నాయకత్వంలో అధికారంలోకి రావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. స్టేషన్ గణపురం గులాబీ జెండా ఎగురవేసి ముఖ్యమంత్రికి కానుకగా ఆయన కోరారు. మచ్చలేని రాజకీయ నాయకుడిగా పేరు ఉన్న తనను గెలిపించాలని ప్రతి ఒక్కరికి విజ్ఞప్తి చేశారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని వచ్చిన వెంటనే అన్ని పనులు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. రఘునాథపల్లి మండలాన్ని అభివృద్ధి పథంలో ముందు ఉండే విధంగా కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ బోల్లం అజయ్ మణికంఠ, మాజీ జడ్పీటీసీ రాష్ట్ర నాయకుడు మారుజోడు రాంబాబు, గొరిగే రవి, హుస్సేన్ నాయక్, లక్ష్మయ్య గౌడ్, మల్కాపురం శ్రవణ్ కుమార్, శివప్రసాద్, రంగు రాంబాబు, మాచర్ల శ్రీనివాస్, హరీష్ గౌడ్, ఎంపీటీసీ, సర్పంచులు, ముఖ్య పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే తక్కెళ్లపల్లి రవీందర్ రావును కలిసిన ఎమ్మెల్యే శంకర్ నాయక్



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** పట్టణ కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావును మహబూబాబాద్ శాసనసభ్యుడు బానోత్ శంకర్ నాయక్, ఆయన సతీమణి డా.సీతామహాలక్ష్మి మర్యాదపూర్వకంగా కలిశారు. మహబూబాబాద్ ఎమ్మెల్యేగా టికెట్ పొంది కొద్ది రోజుల్లో ప్రచారం నిర్వహించనున్న నేపథ్యంలో సహాయ సహకారాలు అందించాలని, ఎక్కువ సమయం ఇక్కడ కేటాయించి బీఆర్ఎస్, తన గెలుపునకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. వెంటనే స్పందించిన తక్కెళ్లపల్లి రవీందర్ రావు పార్టీ కోసం నేను కష్టపడి పని చేస్తానని, ఎక్కువ సమయం మహబూబాబాద్ లోనే ఉండి ప్రచారం చేస్తానని, మహబూబాబాద్ లో మరోసారి గులాబీ జెండా ఎగిరేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు హామీ పట్ల ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం చేస్తూ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ చైర్మన్ డా.రామ్మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ ఎండీ ఫరీద్, సీనియర్ నాయకులు మార్నేని వెంకన్న ఉన్నారు.

## కేరళ సంప్రదాయ చిత్రానికి జాతీయ అవార్డు




**వరంగల్ వాయిస్, మహాదేవ పూర్:** కేరళ రాష్ట్రంలోని అల్లేప్పె లో అక్టోబర్ 8,9,10 మూడు రోజుల పాటు నిర్వహించిన "ఉస్సేన్ ఖాన్ సిక్స్ నేషనల్ లెవెల్ వర్క్ షాప్" లో మహాదేవపూర్ ఫోటో గ్రాఫర్ పంతకాని రాజు తీసిన కేరళ సంప్రదాయ నృత్యం "తెయ్యం" దేవత చిత్రానికి తృతీయ బహుమతి లభించింది. ఉస్సేన్ ఖాన్ చేతుల మీదుగా ఫోటోగ్రాఫర్ పంతకాని రాజు ఈ అవార్డు అందుకున్నారు. కేరళ సంప్రదాయంలోని కథాకళి, తెయ్యం, కడియర పట్టు కళలపై ఫోటో వర్క్ షాప్ జరుగగా, తెయ్యం దేవత చిత్రానికి ఈ అవార్డు లభించిందని, సంప్రదాయాల నేల కేరళ రాష్ట్రంలో ఈ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని ఫోటో గ్రాఫర్ పంతకానీ రాజు తెలిపారు. జాతీయ స్థాయిలో అవార్డుల పంట పండిస్తున్న పంతకాని రాజును సర్పంచ్ శ్రీపతిబాపు ప్రత్యేకంగా అభినందించారు.

# భూపాల్ నాయక్‌కు కాంగ్రెస్ టికెట్ ఇవ్వాలి



**వరంగల్ వాయిస్, కురవి :** మండల కేంద్రంలోని కిసాన్ పరివార్ ఆఫీసులో భూపాల్ నాయక్ టీమ్ మండలం ముఖ్య నాయకుల సమావేశంలో మండల ఇంఛార్జి గుగులోతు బీమానాయక్ మాట్లాడుతూ డోర్నకల్ నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే, కాంగ్రెస్ పార్టీ గెలవాలంటే, నానావత్ భూపాల్ నాయక్ కు కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయించాలని మండల ఇంఛార్జిలు బీమా నాయక్, విష్ణు నాయక్ లు కోరారు. అదేవిధంగా దశాబ్దల కాలం నుంచి డోర్నకల్ నియోజకవర్గ ప్రాంతం చాలా వెనుకబడి ఉందని, గత 30 సంవత్సరాల పాలనలో అభివృద్ధి శూన్యమని అన్నారు. ప్రభుత్వం చేయాల్సిన పనులే, ఏ అధికారం లేకుండా ఐదు పంచ సూత్రాలతో భూపాల్ నాయక్ డోర్నకల్ నియోజకవర్గం అభివృద్ధికి జూనియర్ కళాశాల, యువతకు ఉపాధి అవకాశాల కోసం సాఫ్ట్ వేర్ కంపెనీ నిర్మాణం, రైతులకు ప్రయోజనం చేసే ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్, పామాయిల్ కంపెనీ, ఏడు మండలాల కేంద్రాల్లో ఉచిత ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేయడం అధికారంలో ఉన్న పార్టీ కూడా సాధ్యం కాదని తెలిపారు. కానీ భూపాల్ నాయక్ తన సొంత ఖర్చులతో ఈ ఐదు పంచ సూత్రాలు విద్యా, వైద్యం, ఆరోగ్య, ఉపాధి, కల్పించడం అంటే డోర్నకల్ నియోజకవర్గ ప్రజలకు భూపాల్ నాయక్ లాంటి వ్యక్తి దొరకడం అదృష్టమని తెలిపారు.తప్పకుండా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేస్తున్న భూపాల్ నాయక్ కుకాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మంగీలాల్ నాయక్, సోమాజి, వాంకుడొతు మంగీలాల్, భగత్ సింగ్ నాయక్, అబ్దుల్, రమేష్, తరుణ్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# చదువుతోనే భవిష్యత్‌ను జయించగలం

## జిల్లా ఇంటర్ విద్యాధికారి అజ్మీరా గోపాల్




**వరంగల్ వాయిస్, ధర్మసాగర్ :** చదువుతోనే బతకగలం.. భవిష్యత్ ను జయించగలమని జిల్లా ఇంటర్ విద్యాధికారి అజ్మీరా గోపాల్ అన్నారు. మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లో జరిగిన ఫ్రెషర్స్ డే వేడుకలకు ముఖ్య అతిధిగా హాజరయ్యారు .అతి తక్కువ కాలంలో కళాశాల సౌకర్యాల కల్పన, విద్యార్థులు వికాసం కోసం ప్రిన్సిపాల్ అస్నాల శ్రీనివాస్ చేస్తున్న కృషి రాష్ట్ర వ్యాప్తంగా ప్రేరణగా నిలుస్తుందని అన్నారు. శక్తి సామర్థ్యాలు ఉన్న విద్యార్థి యువతరం కాలంతో పోటీపడి జ్ఞాన సముపార్జన చేయాలన్నారు. ప్రిన్సిపాల్ ఆస్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ చదువుతోనే జ్ఞానం సంపద పురోగతి కలుగుతాయని, ఈ స్పృహతో రెగ్యులర్ అధ్యాపకులు అదనంగా పని చేస్తూ కళాశాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను, ఉచిత స్టడీ మెటీరియల్ ను అందిస్తున్నారని అన్నారు. ఇంటర్ తో పాటు ఉన్నత విద్య అవకాశాలపై అవగాహనను కల్పిస్తున్నామని, వాటిలో చేరే వరకు సహకారం అందిస్తున్నామని తెలిపారు. విశిష్ట అతిథులుగా పాల్గొన్న ప్రధానోపాధ్యాయులు డా రాంధన్, జ్ఞాన సుందరి, వేణుగోపాల్ లు మాట్లాడుతూ సృజనాత్మక, సామాజిక బాధ్యత గల పౌరులు ప్రభుత్వ విద్యా సంస్థల నుంచే తయారవుతారని అన్నారు. సమాజాన్ని ముందుకు తీసుకపోవడానికి ఏదో ఒక రంగంలో నైపుణ్యం ఏర్పర్చుకోవాలని సూచించారు. విద్యార్థుల గానాలు, నృత్యాగేయాలు, అభినయ నాటికలతో జరిగిన సాంస్కృతిక విభావరి అలరించింది. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు యన్ యస్ యస్ అధికారి జ్యోతి, అధ్యాపకులు కనకయ్య, కరుణాకర్, బాబురావు, సదానందం, రాములు, మంజుల, ప్రభాకర్, అజమ్, గణేష్, శ్రీకాంత్ లతో పాటు 200ల మంది విద్యార్థులు పాల్గొన్నారు .

## ఆర్థిక అక్షరాస్యతపై టీజీబీ అవగాహన



**వరంగల్ వాయిస్, కాటారం:** ఆర్థిక అక్షరాస్యతతో ప్రజలు తమ జీవన ప్రమాణాలను మెరుగుపరుచుకోవచ్చని కాటారం తెలంగాణ గ్రామీణ బ్యాంక్ శాఖ మేనేజర్ ఐలేష్ అన్నారు. మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం పరికిపల్లిలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, పీఎంఎస్బీఐ తదితర పథకాల ప్రయోజనాలను వివరించారు. రుణాలను తిరిగి సకాలంలో చెల్లించాలని రైతులకు సూచించారు. అలాగే మహిళా స్వశక్తి సంఘ సభ్యులకు అవగాహన కల్పించారు. గ్రూపు సభ్యులు తీసుకున్న రుణాలను సకాలంలో తిరిగి చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది, గ్రామ ప్రజలు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలకు మొలుగూరి పరామర్శ



**వరంగల్ వాయిస్, నడికూడ :** మండలంలోని రాయపర్తి, ముస్త్యాలపల్లి గ్రామాలకు చెందిన మార్త కొమురయ్య, బందెల వీరస్వామి అనారోగ్యంతో మరణించగా బుధవారం పరకాల మాజీ శాసనసభ్యుడు మొలుగూరి భిక్షపతి వారికి నివాళులర్పించి, వారి కుటుంబాలను పరామర్శించారు. అనంతరం ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మూల తిరుపతిరెడ్డి, పర్నెం రవీందర్ రెడ్డి, చేనుమల్ల సాంబరెడ్డి, దుబాసి వెంకటస్వామి, బొచ్చు వరప్రసాద్ పాల్గొన్నారు.

## మళ్లీ మొదలైన మత్స్యకారుల్లో ఆందోళన



**వరంగల్ వాయిస్, శాయంపేట:** మండలంలోని పెద్దకోడపాక మత్స్యకార సొసైటీ కార్మికులలో మళ్లీ ఆందోళన మొదలైంది. 13 గ్రామాల మత్స్యకారులు ప్రాజెక్టు చెరువులో కాంటాక్ట్ సిస్టం బంద్ అయినప్పటి నుంచి ఏడు సంవత్సరాలుగా చేపలు పట్టుకుంటూ జీవనం కొనసాగిస్తుండగా నూతనంగా ఎంపికైన మత్స్యకార సొసైటీ చైర్మన్ గండి రాజమౌళి చెరువు కట్టు విధించాలంటూ చాపలు పట్టకూడదంటూ చాపలు పట్టినచో లక్ష రూపాయల జరిమానా విధించడం జరుగుతుందంటూ మత్స్యకారులను భయభ్రాంతులకు గురి చేస్తున్నాడంటూ మత్స్యకారులు ఆందోళన చెందుతున్నారు. బుధవారం చాపలు పట్టుకుంటూ జీవనం కొనసాగించే 300మంది మత్స్యకారులు పత్తిపాక చలివాగు బ్రిడ్జి వద్ద సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. ఈ సమావేశంలో మత్స్యకారులు కుల పెద్ద మనుషులు మాట్లాడుతూ మత్స్యకారుని వృత్తి చాపలు పట్టుకుంటూ జీవనం కొనసాగించడమే తప్ప వేరే పని లేదన్నారు. చెరువుకు కట్టు విధిస్తారని ఇప్పుడున్న పాలకవర్గం హెచ్చరికలు జారీ చేయడంతో మా కుటుంబాలు రోడ్డున పడతాయని, చావులే దిక్కంటూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వమే ఎవరి కుల వృత్తి వారు చేసుకుంటూ బ్రతకాలంటున్నారు. కానీ, కొత్తగా ఎంపికైన చైర్మన్ ప్రాజెక్టు చెరువులో పడవలు దింపి వలలను తీసేస్తానని బెదిరిస్తున్నాడు. ఉన్నత అధికారులు గానీ, ప్రజా ప్రతినిధులు గానీ, మా పొట్ట కొట్టకూడదని విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ విషయంపై ఇప్పుడున్న పాలకవర్గం మత్స్య కార్మికుల పట్ల సానుకూల దృక్పథంతో స్పందించి కార్మికులకు న్యాయం చేయాలని చైర్మన్ ను వేడుకుంటున్నారు. ఈ సమావేశంలో కుల పెద్ద మనుషులు మోరే రాజయ్య, అల్లం కుమార్ స్వామి, కుక్కల సుధాకర్, మత్స్యకార సొసైటీ డైరెక్టర్ పల్లె బోయిన భాస్కర్, కర్ణాకర్, మహేందర్, కుమారస్వామి, పైడి గోపరబోయిన మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## తూర్పు ఎమ్మెల్యే నన్నపునేనిని కలిసిన కాశిబుగ్గ దసరా ఉత్సవ కమిటీ



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ కాశిబుగ్గ దసరా ఉత్సవ సమితి అధ్యక్షుడు ధూపం సంపత్ ఆధ్వర్యంలో వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ను కలిసి బతుకమ్మ, దసరా పండుగకు కావలసిన ఏర్పాట్ల గురించి ఎమ్మెల్యే కు వివరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ బతుకమ్మ దసరా ఉత్సవాలు కావాల్సిన పూర్తి ఏర్పాట్లు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 19వ డివిజన్ కార్పొరేటర్ ఓని స్వర్ణలత భాస్కర్, దసరా ఉత్సవ సమితి కన్వీనర్ మాజీ కార్పొరేటర్ భయ్యా స్వామి, ప్రధాన కార్యదర్శి సముద్రాల పరమేశ్వర్, దసరా పరపతి సంఘం ప్రధాన కార్యదర్శి బాంబుల కుమార్, ఆర్టిఏ మెంబెర్ గోరంటల మనోహర్, మాజీ కార్పొరేటర్ బోట్ల సదానందం, గుత్తికొండ నవీన్, ఓం ప్రకాష్ కొలారియా, మార్టిన్ లూథర్, వేముల నాగరాజు, కంచ సంపత్, సిద్దోజు శ్రీనివాస్, మార్త ఆంజనేయులు, ములుక సురేష్, వలపదాసు గోపి, గణిపాక సుధాకర్, పద్మ గంగాధర్, ఎండీ ఇక్బాల్, చిమ్మని సంతోష్, దేవర ప్రసాద్, పల్లకొండ హరి, పుల్లా రమేష్, కొంగర సురేష్, సిలువేరు రాజు, కలివేలు రాజు, చెన్నూరి కిషోర్, చిలువేరు పవన్, బానోత్ కిరణ్ నాయక్, ఎండీ సలీం, రేపూడి కిరణ్, కోట సతీష్, దేవరకొండ చంద్రమౌళి, జంగం మల్లేశం, వంగరి చంద్రశేఖర్, రామ శివ, మామిడి ముత్తయ్య, ఉత్సవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశ్నించే తత్వం అలవర్చుకోవాలి




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** నేషనల్ కన్జుమర్ రైట్స్ కమిషన్ తెలంగాణ రాష్ట్ర వైస్ చైర్ పర్సన్, అనురాగ్ సొసైటీ ప్రెసిడెంట్ డాక్టర్ అనితా రెడ్డి హనుమకొండలోని స్వదార్ ఆశ్రమంలో అనురాగ్ చేయూత, బాలికా దినోత్సవం కార్యక్రమంలో భాగంగా మహిళల జీవితానికి భరోసా కల్పించడానికి కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న పావని అనే అమ్మాయి కి ఉచితంగా ఉష కుట్టు మిషన్ ను అందజేశారు. అలాగే సంస్థకు బియ్యం బస్తాలు, కంది పప్పు, పండ్లు డాక్టర్ అనితా రెడ్డి అందించారు. అనంతరం జెండర్ ఈక్వాలిటీ బాలికల ప్రాముఖ్యత, మహిళ సాధికారత అంశాలపై పై అవగాహన కల్పించారు. చట్టాల పట్ల అవగాహన ఉంటేనే చట్టాలను వినియోగించు కోగలుగుతారన్నారు. ప్రశ్నించే తత్వాన్ని అలవరచు కోవాలని, తమ హక్కులను కాపాడు కోవాలని తెలిపారు. అలాగే మహిళలు స్వయం ఉపాధి శిక్షణలలో రాణించి ఆర్థికంగా తమ కాళ్లపై తాము నిలబడే స్థాయిలో ఉండాలని, జీవితంలో వచ్చిన కష్టాలను మరచిపోయి పాజిటివ్ థింకింగ్ తో కొత్త జీవితాన్ని ప్రారం భించాలని డాక్టర్ అనితా రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనితారెడ్డి, శైలజ తదితరులు పాల్గొన్నారు.

## ఫక్రుద్దీన్‌కు కేరళ ఫొటోగ్రఫీ అవార్డు



**వరంగల్ వాయిస్, మరిపెడ :** కేరళ అలెప్పిలో ఈనెల 8, 9, 10న జరిగిన హుసేన్ ఖాన్ 6వ జాతీయస్థాయి ఫొటోగ్రఫీ వర్క్ షాప్ విజయవంతంగా ముగిసింది. వివిధ రాష్ట్రాల నుంచి 35మంది ఫొటోగ్రాఫర్లు పాల్గొన్న వర్క్ షాప్ ప్రముఖ ఫొటోగ్రాఫర్, ఫ్యాకల్టీ ఖమ్మంకు చెందిన హుసేన్ ఖాన్ నిర్వహించారు. కేరళ సంప్రదాయ కళలైన కథాకళి, తెయ్యం, కడియారపట్టు, ట్రావెలింగ్ అంశాలపై జరిగింది. ఫొటోవర్క్ షాప్ అనంతరం అలెప్పి లో జరిగిన స్పాట్ కాంపిటీషన్ లో ద్వితీయ బహుమతి ని మరిపెడ కు చెందిన షేక్ ఫక్రుద్దీన్ అందుకున్నారు. సీనియర్ ఫొటోగ్రాఫర్స్ మొయినోద్దీన్ మండలోజు శ్రీనివాస్, ఎలుగోటి వెంకట్, తూర్పాటి సత్యనారాయణ, ఇరుకుల్ల వీరేశం సూర్యప్రకాష్, కొమ్మూరి శ్రీనివాస్, శ్రావణ్, శ్రీహరి, పవన్, కళ్యాణ్, అశోక్, రాజయ్య, ఫొటోగ్రాఫర్లు పాల్గొన్నారు.

## క్యాంబ్రిడ్జ్ మాంటిస్సోరి స్కూల్‌లో ముందస్తుగా బతుకమ్మ సంబురాలు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** నగరంలోని గోపాలపురం కూడలి వద్ద గల క్యాంబ్రిడ్జ్ మాంటిస్సోరి ప్రీస్కూల్ లో బతుకమ్మ పండుగ సందర్భంగా ముందస్తుగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. విద్యార్థినులు అందరూ బతుకమ్మలతోనూ విద్యార్థులందరూ కోలాలతోనూ ఆటపాటలతో అలరించారు. ప్రీ స్కూల్ సెక్రటరీ తాబేటి శ్రావణి విద్యార్థులకు చిన్నతనం నుంచే మన సంస్కృతి, సాంప్రదాయాల గురించి అవగాహన కల్పించడం వలన పండుగలపై సాంప్రదాయాలపై మక్కువ పెరుగుతుందన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ వంశీకృష్ణ ఐలీ మాట్లాడుతూ పిల్లలకు చదువును ఆటల రూపంలో నేర్పించాలని వాటితో పాటు సాంస్కృతిక విషయ పరిజ్ఞానం పెరగాలన్నారు. ఇటువంటి ప్రోగ్రామ్స్ వలన సోషియల్ కమ్యూనికేషన్ పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీచర్స్ రజిని, జంగేటి హెప్సిబా, దాసరి రమ్య, విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# విశ్వకర్మ యోజన పథకానికి దరఖాస్తు చేసుకోండి

## రాష్ట్ర కార్యవర్గం సభ్యులు లేగ రామ్మోహన్ రావు



**వరంగల్ వాయిస్, దేవరుప్పుల :** మండల కేంద్రంలో బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో రాష్ట్ర కార్యవర్గం సభ్యుడు లేగ రామ్మోహన్ రావు మాట్లాడుతూ ప్రధాని మోదీ విశ్వకర్మ యోజన దరఖాస్తు చేసుకోవాలని పిలుపునిచ్చారు. దేశంలోని చిన్న వ్యాపారుల పరిశ్రమలను ప్రోత్సహించడమే ప్రధాని మోదీ విశ్వకర్మ పథకం 2023ని ప్రవేశపెట్టడం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఆర్థిక వ్యవస్థను మరింత ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తుందని పాలకుర్తి గడ్డపై కాషాయం జెండాను ఎగురవేస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులను దారి మళ్లిస్తున్న బీఆర్ఏస్ ప్రభుత్వం ఈ రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధుల ఖర్చు లెక్క వాటా ఎంతో, కేసిఆర్, కేటిఆర్ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన పథకం ద్వారా, రహదారుల అబివృద్ధితో పాటు విస్తరించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగాం జిల్లా అధికార ప్రతినిధి చింత సృజన్, దేవరుప్పుల మండల అధ్యక్షుడు భాగల నవీన్ రెడ్డి, శక్తి కేంద్రం ఇంచార్జి గుంటి అజయ్, రామగిరి గణేష్, నాగపూరి రమేష్, గోలి పెద్ద ఉప్పుల్ రెడ్డి, బస్వ భాస్కర్, ఇలాందుల భాస్కర్, ఉప్పలయ్య, బండి రాజు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ, బీఆర్ఎస్‌లను తిరస్కరిద్దాం



**వరంగల్ వాయిస్, వరంగల్ :**మనువాద కాషాయ పార్టీ బీజేపీని, హామీలను అమలు పరచని బీఆర్ ఎస్ పార్టీని తిరస్కరిద్దామని, కమ్యూనిస్టు విప్లవ కారుల (సీపీఐ(ఎంఎల్) ఆర్ఐ అభ్యర్థులకు ఓటు వేద్దామని తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శి కామ్రేడ్ గడ్డం సదానందం పిలుపునిచ్చారు. నవంబర్ 30న జరుగుబోయే తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు%--%లెనినిస్టు) రెవల్యూషనరీ ఇనిషియేటి వ్, సీపీఐ(ఎంఎల్)ఆర్ఐ పార్టీ 20అసెంబ్లీ స్థానాల్లో తమ అభ్యర్థులను బరిలో నిలుపుతుందని తెలిపారు. హైదరాబాద్ ఉప్పల్ లోని తమ కార్యాలయంలో జరిగిన రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుల సమావేశంలో ఈ నిర్ణయం తీసుకోవటం జరిగిందని పేర్కొన్నారు. ఉప్పల్, ఎల్.బీ నగర్, వరంగల్-వెస్ట్, వరంగల్ఈస్ట్, వర్ధన్నపేట, పరకాల, భూపాలపల్లి, స్టే.ఘణపూర్, హుజురాబాద్, కరీంనగర్, పెద్దపల్లి, రామగుండం, మంచిర్యాల, బెల్లంపల్లి, చెన్నూరు, మంథనిలతో పాటు మరో 4 నియోజక వర్గాల్లో మొత్తం 20 స్థానాల్లో పోటీ చేయా లని అలాగే తాము పోటీ చేయని ఇతర చోటుల్లో విప్లవ ప్రజాతంత్ర శక్తులను, స్వతంత్ర అభ్యర్థులను బలపర్చాలని నిరయం తీసుకున్నామన్నారు. సీపీఐ(ఎంఎల్)ఆర్ఐ సీఓసీ సభ్యులు, తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శి కామ్రేడ్ గడ్డం సదానందం అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు టి.సంతోష్, పూర్ణచందర్ రావు, ఆర్ సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ ప్రజా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా కృష్ణ

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ నగరంలోని 16వ డివిజన్ ధర్మారంలో తెలంగాణ బీసీ ప్రజా సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. అనంతరం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ బీసీ ప్రజా సంఘం వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా కాశిబుగ్గకు చెందిన గూడూరు కృష్ణను తెలంగాణ బీసీ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాయిని భరత్ నియమించారు. ఈ కార్యక్రమలో రాష్ట మహిళ ఇంఛార్జి డాక్టర్ పద్మజా దేవి, వరంగల్ ఉమ్మడి జిల్లా మహిళ అధ్యక్షురాలు గంటి స్వప్న, రాష్ట వర్కింగ్ ప్రెసిడెంట్ ఆడెపు నాగేష్, తుమ్మన పెల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.



# తెలంగాణ సమగ్రాభివృద్ధికి మోడీ చేయూత



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** ప్రధాని నరేంద్ర మోడీ ఈ 9ఏళ్లలో 9లక్షల కోట్లు కేటాయించి తెలంగాణ సమగ్రాభివృద్ధికి చేయూతను అందిస్తున్నారని బీజేపీ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి, బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ ఆస్పిరెంట్ క్యాండీడేట్ కర్ర శ్రీనివాస్ రెడ్డి (కేఎస్ఆర్) తెలిపారు. తొర్రూరులో స్థానిక పార్టీ కార్యాలయంలో బుధవారం బీజేపీ తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ సమగ్రాభివృద్ధి కేవలం బీజేపీతోనే సాధ్యమని తెలిపారు. ప్రధాని మోడీ తెలంగాణకు జాతీయ పసుపు బోర్డు, సమ్మక్క సారక్కల పేరు మీదుగా గిరిజన యూనివర్సిటీ ప్రకటించిన తరువాత రాష్ట్రంలో బీజేపీ గ్రాఫ్ అమాంతం పెరిగిపోయిందన్నారు. తెలంగాణ ప్రజలకు మోడీపై, బీజేపీ పట్ల అపారమైన నమ్మకం, విశ్వాసం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. కేసిఆర్ సర్కారు అవినీతి, కుటుంబ పాలన పట్ల ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తం అవుతోందని, ఈఎన్నికల్లో కల్వకుంట్ల కుటుంబ పాలన అంతం కావడం ఖాయం అని జోస్యం చెప్పారు. ఈ గడీల పాలనలో బందీ అయిన తెలంగాణ తల్లిని విముక్తి చేసి తెలంగాణలో బీజేపీ నేతృత్వంలో పేదల ప్రభుత్వం రావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తంచేశారు. పాలకుర్తి నియోజకవర్గంలో ఎర్రబెల్లి దయాకర్ రావు గెలవడం కోసమే విలువలకు తిలోదకాలు ఇచ్చి లక్షల రూపాయలు ఎరజూపి ప్రతిపక్ష నేతలను సంతలో పశువులను కొన్నట్లు కొంటున్నారని, అనైతిక రాజకీయాలు చేస్తూ పాలకుర్తిలో ప్రశాంత వాతావరణం కలుషితం చేస్తున్నాడని ఆరోపించారు. కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థను ఖూనీ చేస్తున్న కుటుంబ పార్టీలకు ఈ ఎన్నికల్లో గుణపాఠం తప్పదని హెచ్చరించారు. బీఆర్ఎస్ కు ఓటేస్తే కాంగ్రెస్ కు ఓటేసినట్లేననీ, కాంగ్రెస్ కు ఓటేస్తే బీఆర్ఎస్ కు వేసినట్లే అని తెలంగాణ ప్రజలు విచక్షణ తో ఆలోచించి ఈ కుటుంబ పార్టీలకు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. బీజేపికి ఒక్క అవకాశం ఇచ్చి ఆదరించి ఆశీర్వదిస్తే డబుల్ ఇంజిన్ సర్కారు ద్వారా రాష్ట్రంలో అభివృద్ధిని పరుగులెత్తిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి, 15వ అధికార ప్రతినిధి కొలుపుల శంకర్, ఎస్సీ మోర్చా అర్బన్ అధ్యక్షుడు మంగళపల్లి యాకయ్య, అర్బన్ ఉపాధ్యక్షుడు నడిగడ్డ ఉపేందర్, అర్బన్ కార్యదర్శి జలగం రవి, బీజేవైఎం అర్బన్ ప్రధాన కార్యదర్శి నూకల నవీన్, సోషల్ మీడియా కన్వీనర్ కుమ్మరి కుంట్ల శివ, మండల నాయకులు పప్పుశెట్టి సంతోష్, భాస్కరాచారి, దేవరకొండ విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# పంచవర్షిక ప్రణాళికల కరపత్రాలను ఆవిష్కరణ



**వరంగల్ వాయిస్, మరిపెడ :** మున్సిపాలిటీ కేంద్రంలో కిసాన్ పరివార్ అధినేత ఆఫీసులో భూపాల్ నాయక్ టీమ్ మండల ఇంచార్జిలు ఏడెల్లి వెంకన్న, కారంపూరి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో భూపాల్ నాయక్ భవిష్యత్తులో చేయబోయే పంచవర్షిక ప్రణాళికల కరపత్రాలను ఆవిష్కరించారు. ఏ అధికారం లేకుండానే ప్రజల బాగు కోరే నాయకుడు భూపాల్ నాయకే నని అన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ దశాబ్దాల కాలం నుంచి డోర్నకల్ నియోజకవర్గ ప్రాంతం చాలా వెనుకబడి ఉందని, గత 30 సంవత్సరాల అభివృద్ధి శూన్యమని అన్నారు. డోర్నకల్ నియోజకవర్గంలో ఉన్నత చదువులు చదివిన యువత సంఖ్య అధికంగా ఉందని,కానీ ఉపాధి అవకాశాలు లేక పార్టీ పార్టీల జెండాలు మోయడానికే నాయకులు యువతను వాడుకుంటున్నారన్నారు. యువత భవిష్యత్తుకు భూపాల్ నాయక్ భరోసా కల్పిస్తున్నారని తెలిపారు. హైదరాబాద్ లాంటి పెద్ద పెద్ద పట్టణాల్లో ఉండే సాఫ్ట్ వేర్ కంపెనీలను మారుమూల గ్రామమైన సుధనాపల్లిలో స్థాపించి 200వందల మంది యువతకు ఈ రెండు నెలల్లో ఉపాధి అవకాశం కల్పిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో అఖి,లాలు, నిరంజన్, వెంకన్న, మంగీలాల్, విజయ్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ గెలుపుతోనే అభివృద్ధి



**వరంగల్ వాయిస్, రఘునాథ్ పల్లి :** మండల కేంద్రం పరిధిలోని కోమల్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి, గోవర్ధనగిరి, మండల గూడెం, లక్ష్మీ తండా గ్రామంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గ ఇంచార్జి సింగపురం ఇందిర ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను గడపగడపకు చేరవేస్తూ గ్రామ ప్రజలకు, మహిళలకు రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వరలక్ష్మి నరేందర్, బ్లాక్ అధ్యక్షుడు గాదె రమేష్ కోళ్ల రవి గౌడ్, జనగామ జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షుడు, రఘునాథపల్లి ఇంచార్జ్ లోకుంట్ల ప్రవీణ్, జనగామ జిల్లా మహిళ ఉపాధ్యక్షురాలు విజయ మేరీ,ఘన్ పూర్ నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షుడు నీలం యువరాజ్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గొల్లూరి పృథ్వీ, ఎంపీటీసీ అల్లిబిల్లి కృష్ణ, షబ్బీర్ మియా, గుగులోతు కొమురెల్లి, అంజిరెడ్డి, కావటి భాస్కర్ రాజ్ కుమార్ రఘునాథపల్లి మండల మహిళా అధ్యక్షురాలు ఎంపీటీసీ ఉషా రవి, కముసని మధుసూదనరెడ్డి, తోటకూర రమేశ్, గోపాల్ బాబు, బొల్లాపల్లి కుమార్, కండ్లకొల కిషన్, రమేశ్, హరీష్, టోనీ, గ్రామ పార్టీ అధ్యక్షులు బొల్లపల్లి కుమారస్వామి, కుంట కొమురయ్య, బద్రు నాయక్, రాజశేఖర్ రమేశ్, వెంకట స్వామి, కొన్నే మల్లయ్య, సిధయ్, పలువురు వార్డు మెంబర్లు, మాజీ ఎంపీటీసీలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# ఏబీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి




**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** గ్రామీణ ఉపాధి హామీ చట్టం అమలులో కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం చట్టాన్ని నీరుగార్చి కోట్లాది మందిని పనికి దూరం చేసి పేదల నోట్లో మట్టి కొట్టే నూతన ఏబీపీఎస్ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలి వ్యవసాయ కార్మిక సంఘం మహబూబాబాద్ జిల్లా నాయకులు కుర్ర మహేష్ డిమాండ్ చేశారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని వారి సంఘం కార్యాలయంలో బుధవారం నిరసన కార్యక్రమం నిర్వహించి అనంతరం స్థానిక ఎంపీడీవో సూపర్ డెండెంట్ అనురాధకు వినతి పత్రం అందజేశారు. రాష్ట్రంలో కోటి ఐదు లక్షలకు పైగా ఉపాధి హామీ పథకం ద్వారా లబ్ధి పొందుతుంటే కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విధానం ద్వారా ఆధార్ అనుసంధానంతో నేటికీ 42లక్షల మంది అనుసంధానం చేసుకోలేదని తెలిపారు. ఇప్పటికే వ్యవసాయంలో కూలి పనులు దొరకక యంత్రాల రాకతో గ్రామీణ పేదలకు పనులు కరువయ్యాయని తెలిపారు. ఉపాధి నిధులు పెంచి పనులు కల్పించాలని కోరారు. బీజేపీ ప్రభుత్వం ఉపాధిలో నూతన విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి చేపూరి గణేష్, పట్టణ అధ్యక్షుడు తేలూరి వీరభద్రం, సుధాకర్, స్పందన, ఉప్పలయ్య, ఎల్లయ్య పాల్గొన్నారు.

# విద్యార్థినులు అన్ని రంగాల్లో రాణించాలి

## ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల(కో ఎడ్యుకేషన్ )లో విద్యార్థుల్లో స్నేహపూరిత వాతావరణం పెంపొందించడానికి ఫ్రెషర్స్ డే వేడుకను నిర్వహించారు. ఈ కార్య్రమానికి కళాశాల ప్రిన్సిపల్ ఎస్ ధర్మేంద్ర అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా జిల్లా ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఎ.గోపాల్ హాజరయ్యారు. సరస్వతీ మాత చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా జిల్లా ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని తెలిపారు. సామాజిక,ఆర్థిక, రాజకీయ పరమైన అంశాల పట్ల అవగాహన, పెద్దల పట్ల గౌరవం కలిగి లక్ష్యసాధన కోసం నిరంతరం శ్రమించాలని సూచించారు. జన్మనిచ్చిన తల్లిదండ్రులను, విద్య నేర్పిన గురువులను మరువకూడదన్నారు. 18 సం.రాలు నిండిన ప్రతి ఒక్కరూ తమ ఓటహక్కును నమోదు చేసుకోని, విధిగా తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని సూచించారు. డీఐఈఓ గోపాల్







మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తు ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ ధర్మేంద్ర మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతికను సద్వినియోగం చేసుకొని చదువుతో పాటు సంస్కారంతో సమాజంలో ముందుకెళ్లాలని తెలిపారు. ప్రైవేటు జూనియర్ కళాశాలకు ధీటుగా తమ కళాశాలలో ఇంటర్ విద్యతో పాటు ఐఐటీ, జే ఈఈ, ఎంసెట్ కోచింగ్ ఇస్తు,రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించినట్లు తెలిపారు. అనంతరం చదువులో ప్రతిభ కనబరిచిన, రాష్ట్రంలో ప్రముఖ కంపెనీలలో ఉద్యోగాలు సాధించిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు అందించి అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్తులు ప్రదర్శించిన దేశభక్తి, ఆధ్యాత్మిక, జానపద నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ఎస్ ధర్మేంద్ర అధ్యాపకులతో కలిసి ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, డీఐఈఓ గోపాల్ ను శాలువాతో సన్మానించి మెమొంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఒకేషనల్ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ దివాకర్, కళాశాల సీనియర్ అధ్యాపకులు మాధవి, విజయ నిర్మల, జీజేఎల్ఏ అసోసియేట్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కేయూ పోలీసుల వాహన తనిఖీలు



**వరంగల్ వాయిస్, కేయూ :** వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదేశాల మేరకు బుధవారం కేయూసీ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ చెక్ పోస్ట్ ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కరీంనగర్ టు వరంగల్ ప్రధాన రహదారి ఎర్రగట్టుగుట్ట క్రాస్ రోడ్‌లో కేయూ ఇన్‌స్పెక్టర్ అబ్బయ్య వాహనాలను తనిఖీ చేశారు. ఎస్సైలు సురేష్, అనిల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా సత్తనపల్లి శ్రీధర్



**వరంగల్ వాయిస్, రేగొండ :** ఆర్ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ మండల కమిటీ ఎన్నిక బుధవారం మండలంలోని కొడవటంచ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ ప్రాంగణంలో జరిగాయి. ఎన్నికల్లో మండల అధ్యక్షుడిగా భాగిర్తిపేట గ్రామానికి చెందిన సత్తనపల్లి శ్రీధర్, ఉపాధ్యక్షుడిగా కిన్నెర కుమార్, కొడారి దేవేందర్, ప్రధాన కార్యదర్శి తోడేటి అశోక్, కోశాధికారి, పొనగాటి జాని, ప్రచార కార్యదర్శిగా ఎరబాటి శివ కృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ అమ్ముల పోషాలు, గౌరవ అధ్యక్షుడిగా నామాల రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికకు ఆర్ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కమిటి నాయకులు వెంకటనారాయణ, కుమార్ యాదవ్, జయశంర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు కత్తి సంపత్, ప్రధాన కార్యదర్శి రాజేందర్, చైర్మన్ లక్ష్మినారాయణ, ఉపాధ్యక్షుడు బొద్దుల సంతోష్, ఈసీ మెంబర్, మీడియా కన్వీనర్ బోయిని రాజు, మండల ఆర్ఎంపీ పిఎంపీ వైద్యులు పాల్గొన్నారు.

### కొత్తపల్లిగోరి మండల అధ్యక్షుడిగా ఈర్ల శ్యామ్..

**వరంగల్ వాయిస్, కొత్తపల్లి గోరి :** ఆర్ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ మండల కమిటీ ఎన్నిక బుధవారం మండలంలోని కొడవటంచ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ ప్రాంగణంలో జరిగింది. ఈ ఎన్నికల్లో మండల అధ్యక్షుడిగా ఈర్ల శ్యామ్, ఉపాధ్యక్షుడిగా రాయారాకుల కొంరయ్య, ప్రధాన కార్యదర్శిగా అక్కపల్లి రాజు, కోశాధికారి పుట్ట రాంబాబు, ప్రచార కార్యదర్శిగా అల్లాడి రంజిత్, సహాయ కార్యదర్శి లసాని శంకర్ రావు, గౌరవ అధ్యక్షుడిగా ముదుపు అశోక్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికకు ఆర్ఎంపీ, పిఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కమిటి నాయకులు వెంకటనారాయణ, కుమార్ యాదవ్, జయశంర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు కత్తి సంపత్, ప్రధాన కార్యదర్శి రాజేందర్, చైర్మన్ లక్ష్మినారాయణ, ఉపాధ్యక్షుడు బొద్దుల సంతోష్, ఈసీ మెంబర్, మీడియా కన్వీనర్ బోయిని రాజు మండల ఆర్ఎంపీ, పీఎంపీ వైద్యులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి బాల్యమిత్రుల ఆర్థిక సహాయం



**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** పర్వతగిరి మండలం చెరువు కొమ్ము తండా గ్రామానికి చెందిన బానోత్ శ్రీనివాస్ (తండ్రి హరిచంద్) ఇటీవల యాక్సిడెంట్ లో చనిపోయిన విషయం విదితమే. తండ్రి హరిచంద్ పరిస్థితి ఇంకా విషమంగా ఉండడంతో వారి కుటుంబ సభ్యులను శ్రీను స్నేహితులు పరామర్శించారు. మండల కేంద్రంలో గల ప్రాథమిక ఉన్నత పాఠశాలలో 2005-06 సంవత్సరంలో శ్రీనివాస్ తో కలిసి పదో తరగతి వరకు చదువుకున్న బాల్యమిత్రులు తిరుపతి, మురళి, సుమాంజలి, రాధిక, సంతోష్ , సంధ్యరాణి, రమేష్, మమత, గణేష్, రజిత, అనిత, రజిత, రాజు, శ్రీలత, రవిప్రసాద్, రాధిక, శ్రీను బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా రవి ప్రసాద్ మాట్లాడుతూ దాతలు ఎవరైనా ఉంటే ముందుకొచ్చి బాధిత కుటుంబ సభ్యులను ఆదుకోవాలని కోరారు.

## బీజేపీ పథకాల కరపత్రాల పంపిణీ



**వరంగల్ వాయిస్, దామెర :** మండలంలోని పులుకుర్తి గ్రామంలో మండల అధ్యక్షుడు జంగిలి నాగరాజు ఆధ్వర్యంలో బీజేపీ గడపగడపకు కరపత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఇంటింటి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో డా.పగడాల కాళీ ప్రసాద్ రావు, ప్రధాన కార్యదర్శి గన్ను సతీష్, జిల్లా కిసాన్ మోర్చా కోశాధికారి సూరచందర్, ఓబీసీ కార్యవర్గ సభ్యులు గొల్లపల్లి గిరిధర్, శక్తి కేంద్రం ఇంచార్జ్ శ్రీనాథ్, బూత్ అధ్యక్షులు ఈదునూరి ప్రవీణ్, రాజు, ఓబీసీ మండల అధ్యక్షుడు పెంచాల జగన్, కన్వీనర్ రాకేష్, కుమార్, శ్రీధర్, మాజీ సర్పంచులు పూజా సత్యనారాయణ, పెరిక సత్యం, వెంకన్న, మహేష్, బొచ్చు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా ఎన్నికల ప్రవర్తన నియమావళిని అమలు

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె.శశాంక

**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో బుధవారం రానున్న అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్ తో కలిసి జిల్లా అధికారులతో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె.శశాంక సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలు జరిగే విధంగా జిల్లా అధికారులు చూడాలన్నారు. ఎటువంటి సందేహాలున్న నివృత్తి చేసుకోవాలని, ప్రతి మండల, డివిజన్, గ్రామ పంచాయితీల భవనాలలో ఇంకా ఏమైనా ఫొటోలు, క్యాలెండర్, స్టిక్కర్స్ ఉంటే తీసివేయాలని ప్రతీ సంక్షేమ, అభివృద్ధి పథకాలకు సంబంధించి రాజకీయ పార్టీల ఫొటోలు లేకుండా చూసుకోవాలన్నారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పై ప్రభుత్వ కార్యాలయాలలో క్రింది స్థాయి సిబ్బందికి అవగాహన కలిగించాలన్నారు. ఎలక్షన్ కోడ్ అమలుకు ముందు సాంక్షన్ అయి ఉన్న పెండింగ్ పనులను పూర్తి చేసే విధంగా చూడాలని తెలిపారు. ఇంకా కొత్తగా సాంక్షన్ పనులకు పర్మిషన్ ఇవ్వవద్దని అన్నారు. ఎటువంటి అవుట్ సోర్సింగ్ ఉద్యోగ నియమాకాలు చేపట్టవద్దని కలెక్టర్ తెలిపారు. ప్రజావసరాలకు వాడే వాహనాల విషయంలో



కోడ్ అమలును అధికారులు చూడాలని సూచించారు. కార్యాలయాల్లో ఓటర్ ఆవేర్నెస్ ఫోరం తయారు చేసుకోవాలని, ప్రతి ఒక్క జిల్లా అధికారి తమ కార్యాలయాలలో సిబ్బందితో ఓటర్ యాప్ లో తమ పేరును ఉన్నది లేనిది నిర్ధారించుకునేలా చూడాలన్నారు. రెండు నియోజక వర్గాల్లో ఓటర్లు ఉన్నారు. పోలింగ్ సిబ్బంది కొరకు కేపబులిటీని బట్టి సిబ్బందిని నియమించుకోవడం జరుగుతుందని అందులో ఎటువంటి మినహాయింపు ఉండదని తెలిపారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ రమాదేవి, ఆర్ అండ్ బీ ఈఈ తానేశ్వర్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీలో చేరిన యువకులు



**వరంగల్ వాయిస్, పరకాల :** నియోజకవర్గంలోని లక్ష్మీపురం గ్రామంలోని యువకులు నరేంద్ర మోడీ 9సంవత్సరాల సుపరి పాలనకు ఆకర్షితులై అవినీతి రహిత పరిపాలనను ముద్దులై నరేంద్ర మోడీ నాయకత్వానికి బాసటగా సైనికులుగా బీజేపీలో చేరారు. వారికి పరకాల మాజీ శాసనసభ్యుడు మొలుగూరి భిక్షపతి, బీజేపీ నాయకుడు డాక్టర్ కాళీప్రసాద్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వారిలో లక్ష్మీపురం పురం గ్రామానికి చెందిన చెల్పూరి రాజు, కందికొండ రాజు, పుట్ట శ్రీకాంత్, చెల్పూరి మనోజ్, రేణిగుంట్ల సిద్దు, కంచర్ల శివకుమార్, పల్లబోయిన కుమారస్వామి, చెల్పూరి సాయి, చెల్పూరి మధుకర్, సంఘు రాజు, చెల్పూరి రణధీర్ పాల్గొన్నారు.

# వయ్యారాలు ఒలకబోసిన మీనాక్షి చౌదరి

ఇచ్చుట వాహనములు నిలుపరాదు తో హీరోయిన్ గా పరిచయం అయ్యింది మీనాక్షి చౌదరి. ఈ ఆశించిన స్థాయిలో విజయం సాదించపోయినా.. మీనాక్షి నటన పేక్షకులను ఆకట్టుకుంది. ఆ క్రేజ్ తో మాస్ రాజా రవితేజ నటించిన ఖిలాడి లో ఛాన్స్ అందుకుంది. ఈ లో తన గ్లామర్ తోనూ ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది మీనాక్షి చౌదరి. ఇక ఇప్పుడు ఈ అమ్మడి దశ తిరిగింది. సూపర్ స్టార్ మహేష్ బాబు సరసన నటించే ఛాన్స్ అందుకుంది మీనాక్షి. గుంటూరు కారం లో సెకండ్ హీరోయిన్ గా నటిస్తుంది. అలాగే వరుణ్ తేజ్ మట్కా లోనూ హీరోయిన్ గా చేస్తోంది. వీటితో పాటు తమిళ్ లో ఓ బడా హీరో లోనూ ఛాన్స్ అందుకుంది వినిపిస్తున్నాయి. ఇక సోషల్ మీడియాలో అందాలు ఆరబోస్తూ అభిమానులను కవ్విస్తుంది మీనాక్షి చౌదరి. ఈ అమ్మడి అందానికి ఫిదా కానీ కుర్రాళ్ళు ఉండరేమో అంతలా ఆకట్టుకుంటుంది మీనాక్షి చౌదరి.



# పాన్ ఇండియా మూవీగా జార్జ "ఆంటోని"..



పలు మలయాళ సినిమాలతో జోజు జార్జ్ తెలుగు వారికి సైతం దగ్గరయ్యాడు. నేరుగా తెలుగు సినిమాలు చేయకపోయినా ఆయన చేసిన పలు మలయాళ సినిమాలు తెలుగులో డబ్ అయి ఓటీటీలో రిలీజ్ అయ్యాయి. అలా ఆయన తెలుగు ప్రేక్షకులకు కూడా పరిచయం అయ్యారు. ఇక ఆయన ప్రధాన పాత్రలో ఆంటోని అనే సినిమా రూపొందుతోంది. ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా మలయాళం, హిందీ, తమిళ్, తెలుగు భాషల్లో నవంబర్ 23న విడుదల కాబోతోంది. ఎయిన్స్టిన్ మీడియా, నెస్టల్ స్టూడియో అల్ట్రా మీడియా ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్స్ పై జోజు జార్జ్, కల్యాణి ప్రియదర్శన్ , చెంబన్ వినోద్ జోష్, నైలా ఉష ప్రధాన పాత్రల్లో ఈ సినిమాలో నటించారు. ఈ సినిమాకు జోషి దర్శకుడు కాగా ఎయిన్స్టిన్ జాక్ పాల్ నిర్మాతగా వ్యవహరించారు. బ్లడ్ రిలేషన్స్ తో కూడిన ఎమోషనల్ జర్నీ ఆంటోని అని చెబుతూ ఇటీవల విడుదలైన ఈ చిత్ర ఫస్ట్ లుక్ పోస్టర్ కు మంచి రెస్పాన్స్ లభించింది. ఇక ఈ సినిమా నుంచి టీజర్ ను దసరా సంధర్భంగా అక్టోబర్ 19న రిలీజ్ చేస్తున్నట్టు ప్రకటించారు. ఈ సందర్భంగా హీరో జోజు జార్జ్ మాట్లాడుతూ గతంలో నేను దర్శకుడు జోషి దర్శకత్వంలో చేసిన పోరింజు మరియం జోస్ నటుడిగా నాకు మంచి గుర్తింపు తెచ్చింది, ఆంటోని సినిమా కూడా అదే తరహాలో విజయం సాధిస్తుందని నమ్ముతున్నానని అన్నారు. ఇక ఈ సినిమాకు జెక్స్ బెజాయ్ సంగీతం అందించగా రెనాడివ్ సినిమాటోగ్రఫీ అందించారు.

# మరోసారి అందాలతో.. మతిపోగొడుతుంది



బిగ్ బాస్ పుణ్యమా అని చాలా మంది అమ్మాయిలు పాపులర్ అయ్యారు. బయట పెద్దగా తెలియక పోయిన బిగ్ బాస్ గేమ్ షోకి వెళ్లడంతో మంచి క్రేజ్ తెచ్చుకున్నారు. అలాంటి వారిలో స్రవంతి చొక్కారపు ఒకరు. బిగ్ బాస్ గేమ్ షోతో మంది క్రేజ్ సొంతం చేసుకుంది. ఆటతోనే కాదు తన గ్లామర్ తో ప్రేక్షకులను ఆకట్టుకుంది స్రవంతి చొక్కారపు. బిగ్ బాస్ తర్వాత స్రవంతి ల్లో రాణిస్తుందని అనుకున్నారు. బిగ్ బాస్ పుణ్యమా అని చాలా మంది అమ్మాయిలు పాపులర్ అయ్యారు. బయట పెద్దగా తెలియక పోయిన బిగ్ బాస్ గేమ్ షోకి వెళ్లడంతో మంచి క్రేజ్ తెచ్చుకున్నారు. అలాంటి వారిలో స్రవంతి చొక్కారపు ఒకరు. బిగ్ బాస్ గేమ్ షోతో మంది క్రేజ్ సొంతం చేసుకుంది. ఆటతోనే కాదు తన గ్లామర్ తో ప్రేక్షకులను ఆకట్టుకుంది స్రవంతి చొక్కారపు. బిగ్ బాస్మరోసారి మెగా ఆఫర్ పట్టేసిన బుట్టబొమ్మ.. ? తర్వాత స్రవంతి ల్లో రాణిస్తుందని అనుకున్నారు. కానీ సోషల్ మీడియాలో స్రవంతి చొక్కారపు చాలా యాక్టివ్ గా ఉంటుంది. బిగ్ బాస్ తర్వాత ఓ రేంజ్ లో గ్లామర్ షోతో ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. పెళ్ళైనా కూడా తరగని గ్లామర్ తో ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది స్రవంతి. హాట్ హాట్ ఫొటోలతో సోషల్ మీడియాను షేక్ చేస్తోంది స్రవంతి. తాజాగా స్రవంతి షేర్ చేసిన ఫోటోలు కుర్రకారు మతిపోగొడుతున్నాయి. బ్లాక్ కలర్ డ్రస్ లో ఓ రేంజ్ లో అందాలు ఆరబోసింది శ్రవంతి చొక్కారపు.

# ఓటీటీలోకి మార్క్ ఆంటోనీ




కోలీవుడ్ స్టార్ హీరో విశాల్ నటించిన లేటెస్ట్ మూవీ మార్క్ ఆంటోనీ మూవీ.. సెప్టెంబర్ 15 న థియేటర్ల లో గ్రాండ్ గా రిలీజైన ఈ మూవీ కోలీవుడ్ లో పాజిటివ్ రెస్పాన్స్‌ను సొంతం చేసుకున్నది. వంద కోట్ల వసూళ్లను రాబట్టి విశాల్ కెరీర్ లోనే హయ్యెస్ట్ గ్రాసింగ్ మూవీగా నిలిచింది. తెలుగు లో మాత్రం ఈ సినిమా ప్రేక్షకుల్ని అంతగా మెప్పించలేకపోయింది. ఈ సినిమాలో మార్క్, ఆంటోనీ గా రెండు పాత్రల్లో విశాల్ కనిపించి మెప్పించాడు.. అతడి నటన తో పాటు లుక్స్ విషయంలో విమర్శకుల నుంచి ప్రశంసలు దక్కాయి.టైమ్ ట్రావెల్ కాన్సెప్ట్ తో రూపొందిన ఈ సినిమాకు అధిక్ రవిచంద్రన్ దర్శకత్వం వహించాడు. ఈ సినిమాలో విశాల్‌తో పాటు ఎస్‌జే సూర్య, సునీల్, రీతూ వర్మ మరియు అభినయ ముఖ్య పాత్రలు పోషించారు.అయితే ఈ మూవీ ఓటీటీలోకి వచ్చేది ఎప్పుడన్నది క్లారిటీ వచ్చేసింది. అమెజాన్ ప్రైమ్ ఓటీటీలో అక్టోబర్ 13 నుంచి ఈ మూవీ స్ట్రీమింగ్ కానుంది.ఈ సినిమా కథ విషయానికి వస్తే..మార్క్ (విశాల్) తండ్రి ఆంటోనీ ఓ గ్యాంగ్‌స్టర్. ఓ గొడవల్లో అతను చనిపోతాడు. తండ్రి కారణంగా మార్క్ ఎన్నో ఇబ్బందులు పడుతోంటాడు. తండ్రిపై ద్వేషంతో రగిలిపోయే అతడికి ఓ టైమ్ ట్రావెల్ ఫోన్ ద్వారా గతంలోకి వెళ్లి ప్రతీకారం తీర్చుకునే అవకాశం వస్తుంది.. అయితే ఆ తర్వాత ఏమైంది.. తన తండ్రిని మార్క్ కలుసుకున్నాడా..తండ్రి విషయంలో తాను చేసిన తప్పును మార్క్ ఎలా సరిదిద్దుకున్నాడన్నదే ఈ సినిమా కథ. 1975 మరియు 1995 బ్యాక్‌డ్రాప్‌లలో ఈ సినిమాను తెరకెక్కించారు డైరెక్టర్ ఆధిక్ రవిచంద్రన్. తెలుగు మరియు తమిళంలో రిలీజైన ఈ మూవీ హిందీలో మాత్రం సెన్సార్ విషయంలో ఇబ్బందులను ఎదుర్కొనింది.. మార్క్ ఆంటోనీ హిందీ వెర్షన్ సెన్సార్ కోసం ఆరున్నర లక్షలు లంచం ఇవ్వాల్సి వచ్చిందని ఇటీవల విశాల్ చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో బాగా వైరల్ అయ్యాయి.


# ఘనంగా సీఎంఆర్ షాపింగ్ మాల్ ప్రారంభం

## సందడి చేసిన సినీనటి రాశి ఖన్నా

## హాజరైన జిల్లా ప్రజాప్రతినిధులు









**వరంగల్ వాయిస్, హనుమకొండ :** నయీంనగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన అతి పెద్ద వస్త్ర వ్యాపార సంస్థ అయిన సీఎం ఆర్ షాపింగ్ మాల్ ను బుధవారం సినీ నటి రాశి ఖన్నా ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించి సందడి చేశారు. ఈ సందర్భంగా రాశి ఖన్నా మాట్లాడుతూ వరంగల్ కు రావడం సంతోషంగా ఉందని హనుమకొండలో ఏర్పాటు చేసిన సీఎం ఆర్ షాపింగ్ మాల్ లో సరి కొత్త వెరైటీలతో కూడిన శారీస్, చూడి దార్స్, గాగ్రాస్, ఉమేన్ వేర్ అనేక రకాలు గా ఉన్నాయని అన్నారు. పండుగ సమయంలో సరి కొత్త డిస్కౌంట్ తో అందరికి అందుబాటులో ఉండే షాపింగ్ మాల్ అని తెలిపారు. చిన్న పిల్లలకు సరి కొత్త వెరైటీలు ఉన్నాయని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆమెతో పాటు మిమిక్రి ఆర్టిస్ట్ శివారెడ్డి కూడా ఉన్నారు. రాశిఖన్నా అభిమానులు కేరింతలతో సందడి చేశారు. లవ్ యూ అల్ అని అందరిని పలకరించింది. వరంగల్ షూటింగ్స్ కోసం చాలా సార్లు వచ్చానని, ఇక్కడికి రావడం చాలా ఆనందంగా ఉందని రాశిఖన్నా తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యమంలో ముఖ్య అతిథులుగా ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్, కార్పొరేటర్ చెన్నం మధుసూదన్, రైస్ మిల్లర్స్ యజమాని, బియ్యం ఎగుమతి వ్యాపారి ఎన్.రామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు.






# ఎన్నికల ప్రక్రియపై అవగాహన ఉండాలి

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఎన్నికల ప్రక్రియపై అవగాహన ఉండాలని, అప్పుడే ఎన్నికలు సజావుగా నిర్వహించగలమని కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి సిక్తా పట్నాయక్ మాస్టర్ ట్రైనీ లకు స్పష్టం చేశారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సాధారణ ఎన్నికల నిర్వహణపై మాస్టర్ ట్రైనీలకు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమానికి కలెక్టర్ హాజరై పోలింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణపై ప్రతి అంశాన్నీ క్షుణ్ణంగా తెలుసుకోవాలన్నారు. మాస్టర్ ట్రైనీలు ఎన్నికల నిర్వహణపై పూర్తిగా అవగాహన చేసుకున్నప్పుడే పోలింగ్ అధికారులకు ఎటువంటి సందేహాలకు తావులేకుండా పూర్తి స్థాయిలో శిక్షణను ఇవ్వగలరని తెలిపారు. గత ఎన్నికల్లో జరిగిన పొరపాట్లు పునరావృతం కాకుండా చూసుకోవాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలోనూ సిబ్బంది, పోలింగ్ ఏజెంట్లకు మాత్రమే అనుమతి ఉంటుందని, ఇతరులకు ప్రవేశం ఉండబోదని స్పష్టం చేశారు. పోలింగ్ ఏజెంట్లు పోలింగ్ కేంద్రాల వద్ద ఎటువంటి ప్రచారం నిర్వహించరాదని తెలిపారు. పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియ గురించి అన్నీ తెలిసినట్లుగానే ఉన్నప్పటికీ చిన్నచిన్న పొరపాట్లు జరిగేందుకు అవకాశం ఉన్నందున వాటికి తావులేకుండా ఉండేందుకే ఈ శిక్షణ తరగతులని కలెక్టర్ వివరించారు. ఈ శిక్షణ వల్ల ఎన్నికల ప్రక్రియపై సందేహాలను నివత్తి చేసుకొని ఎన్నికలు సజావుగా జరిగేందుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ గణేష్, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, రెండు నియోజకవర్గాలకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

# మీడియా సెంటర్‌ను ప్రారంభించిన కలెక్టర్ సిక్తా పట్నాయక్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** కలెక్టర్ సిక్తా పట్నాయక్ సమీకృత జిల్లా కార్యాలయాల భవనంలోని గ్రీవెన్స్ హాల్ పక్కన గల హాల్ లో (జి36) ఏర్పాటుచేసిన మీడియా సెంటర్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ (ఎంసీఎంసీ)ను రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని ఎప్పటికపుడు మీడియా సెంటర్ ద్వారా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా కు అందించాలని సూచించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎంసీఎంసీ కమిటీ ద్వారా చెల్లింపు వార్తలను గుర్తించడం, ప్రచురణ , ముందస్తు అనుమతి లేకుండా ప్రకటనలను ప్రసారం చేయడం, సంబంధిత అభ్యర్థి ప్రచార వ్యయంలో వాటిని లెక్కించడం, సోషల్ మీడియాలో అభ్యర్థులు రాజకీయ పార్టీల ప్రకటనల వంటివి సకాలంలో ఆమోదం మంజూరు చేయాలన్నారు. శాటిలైట్ ఛానెల్ లో వచ్చే వార్తలను పూర్తి స్థాయిలో రికార్డు చేయాలని సూచించారు.వార్తా పత్రికలు, ఈ-పేపర్‌లు, టెలివిజన్ ఛానెల్‌లు, స్థానిక కేబుల్ నెట్‌వర్క్‌లు, సోషల్ మీడియా, మూవీ హాస్‌లు, ఎస్ఎంఎస్ లు, ఇతర ఆడియో-వీడియో విజువల్ మీడియాలతో సహా ప్రకటనలను ఎంసీఎంసీ నుంచి ముందస్తు అనుమతి పొందిన తర్వాత మాత్రమే విడుదల చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. సోషల్ మీడియా లో వచ్చే పోస్టుల పై ప్రత్యేక ద్రుష్టి సారించాలని,ఎన్నికల ప్రవర్తన నియామవాళి అతిక్రమించిన పోస్టులపై చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. ఎన్నికల సంబంధిత పిర్యాదుల కోసం కంట్రోల్ రూమ్ తో పాటు టోల్ ఫ్రీ నెంబర్ 1800 425 1816 ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇది 24గంటలు అందుబాటులో ఉంటుందన్నారు. ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించడానికి మీడియాది కీలక పాత్ర అని, ఎన్నికలకు సంబంధించిన ఎటువంటి సమాచారం అయినా అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీపీఆర్ఓ లక్ష్మణ్ కుమార్, డీఈ భూపాల్, అరుణ, ఎన్నికల సిబ్బంది, సోషల్ మీడియా సిబ్బంది, జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com